

అన్ని దానాల్లోకి
అన్న దానం గొప్పది.
- శ్రీమతి డొక్కా సీతమ్మ


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్యక్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 సంచిక : 02 ఎడిటర్ : నరేష్ సాకే వారసంచిక ( 19-07-2020 ) పేజీలు : 6

janaswaramNEWS 9642067900


## సాల్వెంట్, విజయనగర దాడి బాధితులని పరామర్శించిన జనసేన నాయకులు





న్యూస్ ( జనస్వరం ) : విజయనగరంలో వైసీపీ గూండాలు దాడి చేసిన ఉమ్మడి జనసేన - బిజెపీ అభ్యర్థి శ్రీ నారాయణ రావుని, విశాఖ పట్నంలోని సాల్వెంట్ పరిశ్రమలో గాయపడిన క్షతగాత్రుడు శ్రీ మల్లేశ్వరరావుని జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇద్దరినీ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ గారు, శ్రీ తమ్మిరెడ్డి శివ శంకర్ గారు, జనసేన ఉత్తరాంధ్ర సమన్వయ కమిటీ మెంబర్ శ్రీ బొడ్డేపల్లి రఘు గారు, శ్రీ శివశంకర్ రావు గారు, సతీష్ గారు, మరియు ఇతర జనసేన నాయకులు బాధితులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ ఘటనలకు బాధ్యులైన వారిని వెంటనే శిక్షించాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేశారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన రోజులోపు లక్ష మొక్కలు నాటడానికి శ్రీకారం చుట్టిన జనసైనికులు



జగ్గయ్యపేట ( జనస్వరం) : జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన రోజు సెప్టెంబర్ 2 న రానుంది. ఆ రోజు సందర్భంగా అన్ని నియోజకవర్గాల జనసేన టీం ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాల ముఖ్య నాయకులతో, జనసైనికులతో, వీరమహిళలతో చెట్లు నాటే బిగ్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. అందులో భాగంగానే ఆ ఛాలంజ్ ని స్వీకరిస్తూ ఈరోజున జగ్గయ్యపేట నియోజకవర్గంలో జనసైనికులతో కలిసి నాయకులు ఈమని కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో కొన్ని మొక్కలని నాటటం జరిగింది. ఈ కార్యక్రమంలో కిషోర్ కుమార్ మాట్లాడుతూ జనసేన ముఖ్య ఉదేశాలలో ఒకటైన పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని, అదే విధంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో నెలకొన్న అనేకరకాల ఫ్యాక్టరీ ల వలన వెదజల్లుతున్న కాలుష్యం కోరల నుంచి మనల్ని మనమే రక్షించుకోవాల్సిన బాధ్యత ఉన్నందున, అందులో ఒక భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, ప్రతి ఒక్కరు వారి సొంత బాధ్యతగా తీసుకుని వాళ్ళ పరిధిలో మొక్కల నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, తరుణ్, త్రిశాంత్, హేమంత్, శ్రావణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జగ్గయ్యపేట జనసేన నాయకుడు ఈమని కిషోర్ గారు ప్రతి జనసైనికున్ని కోరారు.

## అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న కడప జనసైనికులు



కడప ( జనస్వరం) : కడప జిల్లా ట్రెజరీ కార్యాలయంలో పని చేస్తున్నటువంటి యస్. టి.ఓ.జి రవి కుమార్ గారు చేస్తున్న అక్రమాలపై జనసేన పార్టీ కడప నగర కమిటీ అధ్యక్షులుD శ్రీ మాలే శివ గారు పత్రికా సమావేశం నిర్వహించారు. అంతులేని అవినీతికి కడప ట్రెజరీ కార్యాలయం నిలిచిందని మాలే శివ గారు అన్నారు. ఈ ట్రెజరీ కార్యాలయంలో ఉన్న ఉన్నతాధికారి యస్.టి.ఓ.జి రవి కుమార్ అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచారని, అతని అనుచరులు సైతం అవినీతికి పాల్పడుతున్నారని చెప్పారు. పదవి విరమణ పొందిన ఉద్యోగుల యొక్క పెన్షన్ వ్యవహారాలపై ఫైల్స్ ముందుకు కదలాలి అంటే లంచం ఇవ్వాలని బహిరంగంగా అడుగుతున్నారని వాపోయారు. (వివరాలు 4లో)

## ఆందోళన కలిగిస్తున్న విశాఖ ప్రమాదాలు



వివరాలు 3 లో

» విశాఖ సాల్వెంట్ కర్మాగారంలో ప్రమాదకరం.
» ఒకరు మృతి, ఆరుగురి పరిస్థితి విషమం

విశాఖపట్నం ( జనస్వరం) : ఈ మధ్య కాలంలో విశాఖపట్నంలో వరుస ప్రమాదాలు చూస్తున్నాం. మన ఆంధ్ర రాష్ట్రంలో చాలా వరకూ రసాయన పరిశ్రమలు విశాఖలో ఉండడం వలన ఇక్కడ వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మొన్న ఎల్.జీ పాలిమర్స్, నిన్న సాయినార్ ఫార్మా, నేడు రాంకీ ఫార్మా

## ఈ ప్రభుత్వంలో ఆలయాల ఆస్తులకు రక్షణ కరువు

~ పోతిన మహేష్

» కోర్టు తీర్పులను ధిక్కరిస్తారా ?
» దోపిడిపై బెజవాడ బ్రదర్స్ నోరు విప్పాలి
» దోపిడిలో దేవాలయ శాఖ ఉన్నతాధికారులకు భాగస్వామ్యం ఉందా ?
» ఈ ప్రభుత్వమే ప్రోత్సహిస్తోందా ?



విజయవాడ ( జనస్వరం ) : ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి హిందూ దేవాలయాలకు రక్షణ లేకుండా పోయిందని దేవాలయాల ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయని జనసేన పార్టీ అధికార ప్రతినిధి శ్రీ పోతిన మహేష్ గారు ఆరోపించారు. అలాగే దేవాలయ ఆస్తుల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని అలాగే, భూముల అన్యాక్రాంతంపై సమగ్ర దర్యాప్తు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ సెంట్రల్ నియోజకపరిధిలో ఉన్న కాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థానం ఆస్తిపై ఎప్పటినుంచో వివాదాలు నడుస్తున్నాయన్నారు. వంశపారపర్య ధర్మకర్తలుగా చెప్పుకుంటున్న ( వివరాలు 3 లో )

## కేతం రెడ్డి వినోద్ రెడ్డి జన్మదిన వేడుకలు, 50 మంది రక్తదానం చేసిన జనసైనికులు.



నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు జిల్లా జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి జన్మదిన వేడుకలు నెల్లూరు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా కేతంరెడ్డి యువసేన ఆధ్వర్యంలో నెల్లూరులోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జనసేన నాయకులు కాకు మురళి రెడ్డి మాట్లాడుతూ..పవన్ కళ్యాణ్ గారి సేవా స్ఫూర్తితో కేతంరెడ్డి వినోద్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని నెల్లూరు నగరంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని అందులో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 50 మంది యువకులు రక్తదానం చేయడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. అనంతరం రెడ్ క్రాస్ ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సురేష్ నాయుడు, కేతంరెడ్డి యువసేన అధ్యక్షులు చెరుకూరి హేమంత్, మల్లేశ్వరరావు, వెంకట్, చందు,మజహర్, జయదేవ్ యువరాజ్, షారుక్, మహిళా నాయకులు ఇందిరా రెడ్డి శిరీష రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

# మగువా ఓ మగువా లోకానికి తెలుసా నీ విలువ?

వినా స్త్రీయా జననం నాస్తి
వినా స్త్రీయా గమనం నాస్తి
వినా స్త్రీయా జీవం నాస్తి
వినా స్త్రీయా సృష్టియేవ నాస్తి

స్త్రీ లేకపోతే జననం లేదు
స్త్రీ లేకపోతే గమనం లేదు
స్త్రీ లేకపోతే సృష్టి లో జీవం లేదు
స్త్రీ లేకపోతే సృష్టే లేదు
అని గొప్పగా చెప్పుకుంటాం..!

కానీ, నేటి సమాజంలో చెప్పుకోవడానికి ఆడవారి గొప్పదనం ఎంతుందో ఆడవారి పైన జరుగుతున్న అత్యాచారాలు కూడా అన్ని ఉన్నాయి.. అమ్మ కడుపులో నుంచే పుడతాం, అమ్మమ్మ, నానమ్మలు చెప్పే కథలే వింటాం, అక్క చెల్లెల్లు జతగా పెరుగుతాం, మరదళ్ళని ప్రేమిస్తాం, ఆటపట్టిస్తాం, భార్యతో జీవితం పంచుకుంటాం. కూతురుని ప్రేమగా పెంచుకుంటాం..! పుట్టిన దగ్గర నుంచి చచ్చేంత వరకు ప్రతి ఒక్కరి జీవితంలో ఆడవారికి ఎంతో ప్రాముఖ్యత ఉంది..!



కానీ వీళ్ళేవరు కాకుండా వేరే అమ్మాయిని మాత్రం తక్కువ చేసి మాట్లాడతాం, చులకనగా చూస్తాం, తప్పుగా ఆలోచిస్తాం..! కానీ తప్పు ఎక్కడ ఉంది, ఎవరిలో ఉంది అని ఆలోచించం, ఎవరైనా అడిగితే మౌనం వహిస్తాం, లేదంటే ఆ తప్పుని కూడా ఆడవారి మీదకే తోసేస్తాం..! కానీ, ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయిన నేటి సమాజంలోని మొదటి తప్పు తల్లిదండ్రుల పంపకం లోనే ఉంది..! ఎందుకంటే అమ్మాయి పుట్టి కాస్త పెరిగి పెద్దయిన నుంచి అబ్బాయిలతో మాట్లాడకు, అబ్బాయిలతో ఆటలాడకు, అని చెప్పడమే తల్లిదండ్రులు చేస్తున్న అతి పెద్ద తప్పు..! కానీ, అదే తల్లిదండ్రుల్లో ఏ ఒక్కరు కూడా తమ కొడుకుకి అమ్మాయిలతో జాగ్రత్తగా నడుచుకో, అమ్మాయిలని గౌరవించు అని చెప్పడం లేరు ఎందుకు..? ఇక ఇప్పుడు పాఠశాలల్లో ఏకంగా అబ్బాయిలు ఒక్క క్లాసు, అమ్మాయిలు ఇంకో క్లాసులో ఉంచి మరి పాఠాలు చెబుతున్నారు..! పిల్లలు పెరిగే వయసులో, మంచి చెడులు తెలుసుకునే వయసులో, మంచి చెడులు చెప్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులది మరియు గురువులది..! కానీ వారెవ్వరూ కూడా పిల్లలకి ఎవరు ఎవరితో ఎలా నడుచుకోవాలి అని చెప్పడం లేరు అందరికి మార్కులు, ర్యాంకులు మాత్రమే కావాలి కాబోలు అందుకే వాటిని మాత్రమే గుచ్చి గుచ్చి చెబుతున్నారు..! ఇలా వారిని ఒకరితో ఒకరు మాట్లాడుకోకుండా దూరంగా ఉంచి ఉంచి వారికే తెలియకుండా వారిలో ఎవరితో అయిన మాట్లాడాలి అనే ఆసక్తి రేకెత్తిస్తున్నారు..! ఎందుకంటే అబ్బాయిలతో మాట్లాడకండి అని చెబుతున్నారు కానీ ఎందుకు మాట్లాడకూడదు అని మాత్రం చెప్పడం లేరు, పిల్లలకి చెప్పిన అర్థం చేసుకునే వయసు లేదు అని అని తల్లిదండ్రుల్లో ఉన్న భయం.! చిన్నప్పటి నుంచి అబ్బాయిలతో మాట్లాడొద్దు మాట్లాడొద్దు అని అమ్మాయిలని రీస్ట్రిక్ట్ చేసి చేసి 17-20 ఏళ్ల వయసులో ఇంటర్మీడియట్ & గ్రాడ్యుయేషన్ చదువుల కోసం వేరే ప్రాంతాలకు పిల్లల్ని పంపిస్తున్నారు..! ఆ వయసులో కలిగే ఆలోచనల వల్ల, కోరికల వల్ల ఇట్టే అబ్బాయిలు అమ్మాయిలు ఆకర్షితులు అవుతున్నారు..! దాన్నే ప్రేమ అనుకుని చేయకూడనివి చేస్తున్నారు, ఇన్నేళ్లుగా తల్లిదండ్రులు బయపడ్డది నిజం అవుతుంది, తెలిసితెలియక చేసిన తప్పుల వల్ల వారి జీవితం కూడా నాశనం అవుతుంది, ఆడపిల్లల పైన జరిగే ఎన్నో అఘాయిత్యాలకి కారణం అవుతుంది..! దీని వల్లే ఎంతో పవిత్రమైన ప్రేమకి కూడా అర్థం మారిపోయింది నేటి సమాజంలో..!

రోజురోజుకీ మనం అభివృద్ధి చెందుతున్న నాగరికతలోకి వెళుతున్నాం, అబ్బాయిలు అమ్మాయిలు కలిసి చదవాల్సిన, ఉద్యోగం చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి.. కాబట్టి పిల్లలకి మాట్లాడొద్దు మాట్లాడొద్దు అని చెప్పడం కాకుండా ఎవరితో ఎలా నడుచుకోవాలో తెలియజేయండి..! ఇద్దరు అమ్మాయిలు మధ్య స్నేహం ఇద్దరు అబ్బాయిల మధ్య స్నేహం ఎంత బలంగా ఉంటుందో, ఒక అబ్బాయి అమ్మాయి మధ్య స్నేహం కూడా అంతే బలంగా మరియు ఎంతో అందగా ఉంటుంది..!

నేటి పరిస్థితుల్లో ఎక్కడెక్కడో చదువుకుంటున్నారు, ఉద్యోగాలు చేస్తున్నారు. అలాంటి చోట కుటుంబ సభ్యులు ఉండకపోవచ్చు, కానీ కొన్ని పరిస్థితుల్లో స్నేహితురాలు ఉంటే తల్లిగా, చెల్లిగా నడుచుకుంటుంది, అలాగే స్నేహితుడు ఒక అన్నగా కాపాడుకుంటాడు..! అనవసరంగా భయపడి తరువాత బాధ పడడం కన్నా ముందు నుంచే రాబోయే పరిస్థితులకు అలవాటు పడేలా పిల్లల్ని సిద్ధం చేయండి మంచిది..! అబ్బాయిలు కూడా తల్లితో చెల్లితో నడుచుకున్నట్టే మన స్నేహితురాళ్ళతో కూడా నడుచుకోవాలి..! అమ్మాయిలని ఎంత ఆటపట్టించినా ఎంత వరకు ఆటపట్టించాలో తెలిసి ఉండాలి, తెలుసుకుని నడుచుకోవాలి..! పైగా ఇప్పుడున్న సమాజంలో ఒక అబ్బాయి అమ్మాయి కలిసి మాట్లాడితే కూడా ఏదేదో ఊహించుకుని ఎగతాళి చేసే పరిస్థితులు ఉన్నాయి..! మనలో ఆలోచన విధానం మారితేనే చాలా వరకు ఆడవారి మీద అత్యాచారాలు తగ్గుతాయి..!

ఇక మనం అందరం పీవీ సింధు, సైనా నెహ్వాల్, మిథాలి రాజ్ క్రీడల్లో రాణించి కప్పులు సాధిస్తే ఎంతో గర్వపడి వాట్సాప్ స్టేటస్, ఫేస్ బుక్ పోస్టులు పెడతాం కానీ మన ఇంటి అడపిల్లలని మాత్రం ఆటలు ఆడటానికి ప్రోత్సహించం..! కాబట్టి ఆడవారు ఎందులోను మగవారికి తీసిపోరు అని మాటలకే పరిమితం కాకుండా వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించుదాం..! దయచేసి ఆడవారిని మనం అందరం గౌరవించుకుందాం, ఎందుకంటే వారు లేకపోతే నిజంగా ఈ సృష్టి ఆగిపోతుంది.. ఎక్కడి వరకో ఎందుకు మన ఇంట్లో మన అమ్మ గురించి తెలుసుకుంటే చాలు ఆడవారిని ఎందుకు గౌరవించాలో అర్థం అవుతుంది.. ఇంట్లో అమ్మ అందరికంటే ముందే నిద్ర లేస్తుంది, ఇల్లు ఉడుస్తుంది, తుడుస్తుంది, దేవుడికి పూజ చేస్తుంది, మనం లేవగానే టీ కాఫీలు పెడుతుంది, అందరికి టిఫిన్ చేస్తుంది,మధ్యాహ్నానికి లంచ్ బాక్స్ రెడీ చేస్తుంది, పిల్లలు స్కూలుకు, భర్త ఆఫీసుకు వెళ్ళగానే, వండిన, తిని పడేసిన సామాన్లు కడుగుతుంది, బట్టలు ఉతికేస్తుంది, మళ్ళీ మనం సాయంత్రం రాగానే టీలు, కాఫీలు, స్నాక్స్ చేసి పెడుతుంది, మళ్ళీ వంట చేస్తుంది, అందరం తిన్నాక తింటుంది. మళ్ళీ అన్ని కడిగేసి అందరం పడుకున్నాక పడుకుంటుంది, మళ్ళీ తెల్లరకముందే మన అందరికంటే ముందు లేస్తుంది..! ఇవన్నీ మనకి తెలిసిన విషయాలే, రోజు చూసే విషయాలే కానీ అమ్మ చేసే పనులు చెయ్యడం మాత్రం చూసి వదిలేసినంత తేలిక కాదు. అంత ఎందుకు మనలో ఎంతో మంది హాస్టల్లో వారానికి ఒక్కరోజు కేవలం మన బట్టలు ఉతుక్కుంటే ఇంట్లో అమ్మ రోజు అందరి బట్టలు ఎలా ఉతుకుతుంది అని అశ్చర్యపోతాం! అమ్మ నిజంగా గ్రేట్ అనుకుంటాం. ఒక్క రోజు కాస్త పని ఎక్కువై అలసిపోతే మగవాళ్ళం ఇంటికి వచ్చి పడుకుంటాం కానీ ఆడవారు అలసిన, ఆరోగ్యం బాగోకపోయిన ఏది ఏమైనా ఎంత పని అయిన వాళ్ళే చేసుకుంటారు. అంతెందుకు ఇంట్లో అమ్మకి ఒంట్లో బాగోలేకపోయినా తాను లేచి టీ, టిఫిన్లు పెట్టిస్తే కానీ టీ తాగని టిఫిన్లు తినని ఇల్లు ఎన్నో ఉన్నాయి. ఆడవారు చేసే శ్రమ కనబడదు కానీ వారే లేకపోతే ఈ సృష్టిలో మానవ మనుగడే కనబడదు.. ఏ ఒక్క మగాడు కూడా ఇంట్లో అమ్మ భార్య చేసే పనులన్నీ ఒకే రోజు చెయ్యలేడు, ఒకవేళ అందులో సగం చేసిన ఆ కష్టం తెలిసి అమ్మకి, భార్యకి దండం పెట్టకుండా ఉండలేడు. కాబట్టి ఇంట్లోని పనుల్లో కూడా ఆడవారికి సహాయపడదాం. ఆడవారితో పోలిస్తే మగవాడిగా బ్రతకడం చాలా తేలిక..! కేవలం మహిళల పైన అత్యాచారాలు జరిగినప్పుడు అయ్యో అనడం కాకుండా, తోటి మహిళని తక్కువ చేసి మాట్లాడకుండా, గౌరవించి నడుచుకుంటూ ముందుకు సాగితే ఈ సమాజం, మన గమనం చాలా సాఫీగా సాగుతుంది. దయచేసి పిల్లలకి ఎవరితో ఎలా నడుచుకోవాలో తెలియజేయండి, తద్వారా రేపటి రోజు ఆడవారి పైన జరిగే అత్యాచారాలని నిర్మూలించండి..! ఇక్కడ ఆడవారి పైన జరిగే అత్యాచారాల పట్ల ప్రభుత్వాలు, న్యాయస్థానాల పని తీరు గురించి ప్రస్తావించడం లేదు ఎందుకంటే వారి తీరు చూస్తూనే ఉన్నాం కదా..! పలుకుబడి ఉంటే న్యాయం త్వరగా జరుగుతుంది లేదంటే పట్టించుకునే నాధుడే కరువయ్యారు..! ఘటనలు జరిగి కోర్టుకు వెళ్లిన కేసుల విచారణ వాయిదాలు పడడమే కాకుండా వేసిన శిక్షలు కూడా వాయిదా పడుతుంటే వాటి గురించి ఇంకేం మాట్లాడతాం..! ఒక్క మాటలో చెప్పాలంటే రాజకీయంగా అతి పెద్ద పదవుల్లో ఉన్నవారి పిల్లలకి ఏమైనా జరితే తప్ప ఆడవారి మీద జరుగుతున్న అఘాయిత్యాల పైన బలమైన చట్టాలు తెచ్చేలా మన నాయకుల్లో చలనం కలిగేలా లేదు..!

*ఈ జగతికి మహిళలే అందం,*
*మహిళల వల్లే ఆనందం,*
*వారు లేకపోతే జగమంతా అంధకారం..!*

ఒక్క మాటలో చెప్పాలి అంటే
ఆశలు పేర్చుకుంటూ
కాదంటే ఓర్చుకుంటూ
బాధ్యతలను తీర్చుకుంటూ
బంధాలను ప్రేమిస్తూ
భారమైనా బ్రతికేస్తూ
బాధను భరిస్తూ
ఘోరాలను సహిస్తూ
బతుకే పోరాటంగా బ్రతికే వారే మహిళలు..!

ఆడపిల్లగా పుట్టడం అదృష్టం,
అమ్మాయిగా పెరగడం ఐశ్వర్యం,
ఇల్లాలుగా కలిసిపోవడం అందం,
అమ్మగా కుటుంబాన్ని మోయడం ఓనత్యం..!

ఆలోచించే తీరు మార్చుకుందాం,
పిల్లల్ని పెంచే మంచి పద్ధతి ఎంచుకుందాం,
ఆడవారి పైన జరిగే అఘాయిత్యాలు
తగ్గించుకుందాం,
మన ఇంట్లో ఆడవారి లాగే అందరూ
ఆడవాళ్ళని గౌరవించుకుందాం..!

~ భరత్ రెడ్డి
Twitter : @ BharathAneNenu

website : https://imbharathanenenu.wordpress.com/

## ఆందోళన కలిగిస్తున్న విశాఖ ప్రమాదాలు

( మొదటి పేజీ తరువాయి )

సిటీలోని సాల్వెంట్ కర్మాగారంలో ప్రమాదం చోటు చేసుకోవడం విశాఖ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోంది. ప్రశాంతమైన వాతావరణం గల విశాఖలో వరస ప్రమాదాలు చేసుకుంటున్న ప్రభుత్వాలు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి, ప్రజా ప్రతినిధులు ఏమి చేస్తున్నారు? పరిశ్రమలు భద్రతా ప్రమాణాలు ఎందుకు పాటించట్లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. విశాఖ సాల్వెంట్ పరిశ్రమలో ప్రమాదకరమైన, మండే స్వభావం గల ఆయిల్ మరియు రసాయనాలు నిల్వ చేస్తున్నపుడు రక్షణ ఏర్పాట్లు పటిష్టంగా ఎందుకు ఉంచడం లేదని, ఈ పేలుడు ఎందుకు సంభవించిందో ప్రజలకు చెప్పాల్సిన జవాబుదారీతనం ప్రభుత్వానికి ఉందని ప్రజలు అంటున్నారు. సాల్వెంట్ పరిశ్రమలో పేలుడు సంభవించినప్పుడు దాని తీవ్రత శబ్దం దాదాపుగా 10 కిలోమీటర్ల వరకు వినిపించందంటే ఎంత భయంకరమైన ప్రమాదం సంభవించిందో అర్థం చేసుకోవచ్చు. అగ్ని కీలలను అదుపు చేయడానికి తీవ్రంగా కష్టపడ్డారని తెలుస్తోంది. ఈ సాల్వెంట్ కర్మాగారం ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఆరుగురికి తీవ్రంగా గాయాలు అవడంతో, అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. కర్మాగారం ఆవరణలో కాలిన తీవ్ర గాయాలతో కనిపించిన మృతదేహం, అర్ధరాత్రి నుంచి కనిపించకుండా పోయిన సీనియర్ కెమిస్ట్ శ్రీ కె.శ్రీనివాస్ అని తెలుస్తోంది. ఈ పరిస్థితి ఘటనపై జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈ ప్రమాద ఘటనపై విశాఖలోని జనసేన ప్రధాన కార్యదర్శి శ్రీ టి. శివ శంకర్ తో పరిస్థితిని ఆరా తీశారు పవన్ కళ్యాణ్ గారు. మృతుని కుటుంబానికి, గాయపడిన వారికి సంతృప్తికరమైన రీతిలో పరిహారం ఇవ్వాలని పవన్ కళ్యాణ్ గారు ప్రభుత్వాన్ని కోరారు. బాధితులకు పరిహారం అందేవరకూ స్థానిక ప్రజా ప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ ప్రమాదంపై క్షుణ్ణంగా విచారణ జరపాలని, ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రభుత్వాన్ని కోరారు.

## జనసేన కార్యకర్తలపై పోలీసుల లాఠీ చార్జ్

విజయనగరం ( జనస్వరం ) : స్థానికంగా పార్వతీపురం లో వివేకానంద కాలానికి అనుకుని ఉన్న శ్మశాన వాటికలో సీతానగరం మండలానికి చెందిన కరోనాతో చనిపోయిన ఇద్దరి శవాల్ని గవర్నమెంట్ అధికారులు పూడ్చి పెడుతుండగా, ఈ విషయం స్థానిక ప్రజలు జనసేన పార్టీ కార్యకర్తలు శ్మశాన వాటిక వద్ద ప్రశ్నించారు. తరువాత జన సైనికులు పై లాటి చార్జ్ చేయడం జరిగింది, దానిని ఖండిస్తూ, పార్వతీపురం మున్సిపల్ ఆఫీసు కు స్థానిక ప్రజలు మద్దతుతో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేయడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ గారు వివరణ ఇస్తూ మరి ఇంకోసారి ఇలాంటి తప్పు జరగదని హామీ ఇచ్చారు.

## మాస్కులు పంపిణీ చేసిన జనసేన కార్యకర్తలు



శ్రీకాకుళం ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం పెద్దకొత్తపల్లి జనసేన పార్టీ కార్యకర్త బాబాజీ నాయకత్వంలో పెద్ద కొత్తపల్లి, కొత్తూరుపేటలో 200 కుటుంబాలకు గాను 500 వందల మాస్కులను జనసేన కార్యకర్తల సహాయంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్యకర్త కాకర్ల బాబాజీ మాట్లాడుతూ కరోనా విభృజిస్తున్న నేపథ్యంలో అందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వస్తే మాస్కులను తప్పనిసరిగా ధరించాలని, శానిటైజర్ వాడాలని భౌతిక దూరం పాటించాలని కోరారు. మానవసేవే మాధవ సేవగా భావించి యువత ముందుకు వచ్చి ప్రజలను ఆదుకోవాలని కోరారు. బాబాజీ, మధు గారు తమ స్వంత నిధులతో జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు తమ వంతుగా సహాయం చేశామని చెప్పారు. ఈ కరోనా కాలంలో యువత ముందుకు వచ్చి తమ వంతు సహాయం చేయాలని కోరారు.

## ఈ ప్రభుత్వంలో ఆలయాల ఆస్తులకు రక్షణ కరువు

( మొదటి పేజీ తరువాయి )

కొందరు ఇదే మాదే అంటూ ప్రజల్లో సైతం అవాస్తవాలు కల్పిస్తున్నారని చెప్పారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయానికి చెందిన 600 గజాల విలువైన స్థలాన్ని, దాన్ని ఆనుకొని ఉన్న సీతారామస్వామి సత్రానికి చెందిన 300 గజాల స్థలాన్ని పి. చంద్రశేఖర్ పురుషోత్తమ శర్మ అనే వ్యక్తులకు అప్పగించాలని ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ ఇద్దరు వ్యక్తులు కూడా చేసుకున్నా అప్పీల్ ను న్యాయస్థానం కొట్టేసిందని, ఆ స్థలం దేవాదాయ శాఖదే అని తీర్పుని ఇవ్వగా, మళ్ళీ సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేస్తే అక్కడ కూడా ఈ ఇద్దరి వ్యక్తులకు నిరాశ ఎదురైందని చెప్పారు. ఆ స్థలాన్ని బెజవాడ బ్రదర్స్ శాశ్వత ఆదాయ వనరుగా మార్చుకునేందుకు చేస్తున్న కుట్ర అంటూ మండిపడ్డారు. ఈ వ్యవహారాలపై బెజవాడ బ్రదర్స్ కు అడ్డు అదుపు లేకుండా అవినీతి చేయాలి అనుకుంటే జనసేన పార్టీ చూస్తూ ఊరుకోదు అన్నారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి జె.ఎస్వీ ప్రసాద్ న్యాయస్థానాలు ఇచ్చిన ఉత్తర్వులను బేఖాతరు చేశారని, మంత్రి, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్లు ఇచ్చిన సిఫారసు లేఖల ఆధారంగా ఆలయ ఆస్తులు అన్యాక్రాంతం చేస్తారా అని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి వంశీ, లకనం శ్యామ్ ప్రసాద్, యస్ కృష్ణ ప్రసాద్, పిల్ల శ్రీనివాస్, ఆర్.ఆర్ రాజు, కె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురం జిల్లా సాధనకు జనసేన అధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు



పార్వతీపురం ( జనస్వరం ) : పార్వతీపురాన్ని జిల్లాగా ప్రకటించకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం అవుతామని పార్వతీపురం జనసేన నాయకులు అన్నారు. పట్టణంలో ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనలో భాగంగా అన్నీ అర్హతలు ఉన్న పార్వతీపురాన్ని జిల్లాగా చేసేందుకు ముఖ్యమంత్రి శ్రీ వైస్ జగన్మోహన్ రెడ్డి చొరవ తీసుకోవాలని, లేని యెడల ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం అవుతామని అన్నారు. పార్లమెంట్ ప్రాతిపదికన జిల్లాలను విభజిస్తున్నప్పటికి, పార్వతీపురం విషయంలో మినహాయింపుతో పార్వతీపురాన్ని అదనపు జిల్లాగా ప్రకటించాలని కోరారు. పార్వతీపురం జిల్లా కావడం అనేది రెండు తరాల భవిష్యత్తుకు సంబంధించిన విషయం అని, జిల్లాగా ప్రకటించని సమయంలో ఆమరణ నిరాహార దీక్షకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోంగాడ గౌరి శంకర్, రెడ్డి కరుణ, చందక, అనిల్, నెయ్యి గాపుల సురేష్, రాజాన, రాంబాబు, బమిడిపాటు చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఎం.వి.శేషగిరి బాబు బదిలీ అధికార పార్టీ రాజకీయ కుట్రలో భాగంగానే జరిగింది

### ~ కేతంరెడ్డి వినోద్ రెడ్డి




నెల్లూరు ( జనస్వరం ) : ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉండే నెల్లూరు జిల్లాలో కలెక్టర్లుగా, జిల్లా అధికారులుగా పనిచేసేందుకు గతంలో ఉత్సాహంగా అధికారులు ముందుకు వచ్చేవారని కానీ నేడు ఆ అధికారులు అధికార వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేల అక్రమాలు, వారు పెడుతున్న ఒత్తిడిని తట్టుకోలేని విధంగా తయారయ్యారని దుయ్యబట్టారు. జిల్లాలో నిజాయితీ గల అధికారిగా పేరు తెచ్చుకుంటూ కరోనా సమయంలో రాష్ట్రంలోనే లేని విధంగా మొట్టమొదటిగా స్పందించి నెల్లూరులో మాల్స్, సినిమా హాళ్లు, హోటళ్లు, రెస్టారెంట్ లు మూపించి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే ఆదర్శంగా నిలిచిన జిల్లా కలెక్టర్ మిరియాల వెంకట శేషగిరిబాబుని బదిలీ చేయించడం వెనుక అధికార పార్టీ నాయకుల కుట్ర ఉందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ గా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహిస్తూ మునిసిపల్ కార్పొరేషన్ లో అవినీతి జరగకుండా చర్యలు చేపట్టడం మొదలుపెట్టారో ఆనాటి నుండి ఆయన మంత్రి, ఎమ్మెల్యేలకు టార్గెట్ గా మారారని తెలిపారు. నెల్లూరు నగరం వెంకటేశ్వరపురం, అక్కచెరువుపాడు ప్రాంతాలలో పేదలకు ఇళ్ల పట్టాల కోసం సేకరిస్తున్న భూముల వ్యవహారంలో గ్రావెల్ తవ్వకాలలో కూడా అధికార పార్టీ వారు అక్రమాలకు పాల్పడుతూ ఉండడంతో వే బిల్లుల మీద సంతకాలు పెట్టనని కలెక్టర్ తెల్పిన వ్యవహారంలో మంత్రి అనిల్ కుమార్ యాదవ్ కోపగించుకున్న విషయం మనకు మాధ్యమాల ద్వారా తెల్సిన విషయమేనని అన్నారు. నెల్లూరు మినీ బైపాస్ రోడ్డుకి రిపేర్ విషయంలో జరుగుతున్న అవకతవకలను కూడా కలెక్టర్ ప్రశ్నిస్తే మంత్రి నొచ్చుకున్న విషయం తెలిసిందేనని అన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ ఎస్.ఈ ఇమాముద్దీన్ ని బిల్లుల పై సంతకాలు పెట్టమని మంత్రి ఒత్తిడి తెస్తే సెలవుపై వెళ్లిన వ్యవహారం కూడా మనకు తెలిసిందే అని అన్నారు. ఇమాముద్దీన్ సెలవుపై మంత్రి కలెక్టర్ ను టార్గెట్ చేసి ఇబ్బందులకు గురి చేసారని తెలిపారు. జిల్లాలో మంత్రులు అధికారులపై ఎలాంటి ఒత్తిడిని తీసుకొస్తున్నారో సాక్షాత్తు వైసీపీ ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి వ్యాఖ్యానించడం మనకు తెలిసిందే అని అన్నారు. జిల్లా కోవిడ్ ఆసుపత్రిలో భోజనం నాసిరకంగా ఉందని, మంత్రి అనిల్ బంధువే కాంట్రాక్టర్ అని తెలిసి కూడా కలెక్టర్ శేషగిరిబాబు కాంట్రాక్టర్ ను తొలగించడంతో మంత్రి మరింతగా టార్గెట్ చేయడం మొదలెట్టారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భూసేకరణ కు తీసుకుంటున్న అసైన్డ్ భూములు కావచ్చు, ప్రైవేట్ భూములకు ఇస్తున్న పరిహారం విషయంలో కావచ్చు అనేక అవకతవకలకు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్పడుతున్నారని, ఒక్క మన జిల్లాలోనే 500 కోట్ల మేరకు స్కామ్ జరుగుతుందని తెలిపారు. నూతన కలెక్టర్ చక్రధర్ బాబు, జేసీ వినోద్ కుమార్ అక్రమాలను అరికట్టకుండా మంత్రులు, ఎమ్మెల్యేలు పెట్టమన్న దగ్గర్లా సంతకాలు పెడితే ఆనాడు వైఎస్సార్ హయాంలో ఐఏఎస్ లు ఇబ్బందులు పడి జైలుకి ఎలా వెళ్ళారో అలాంటి పరిస్థితులే రావచ్చని ఈ అధికార పార్టీ వారితో జాగ్రత్తగా ఉండాలని కేతంరెడ్డి సూచించారు.

బీజేపీ జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కరోనా కట్టడి విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. అక్రమాలకు సహకరించడం లేదని జిల్లా కలెక్టర్ నే టార్గెట్ చేసి మరీ బదిలీ చేయించారంటే ఈ వైసీపీ ఆగడాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఆత్మకూరు ఇన్ ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్, సూళ్లూరుపేట ఇన్ ఛార్జ్ ప్రవీణ్, నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి, గుణుకుల కిషోర్, కాకు మురళీ రెడ్డి, జనసేన బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న కడప జనసైనికులు

( మొదటి పేజి తరువాయి)

అధికారాన్ని అడ్డుపెట్టుకొని సొంత కొడుకు దత్తత పేరుతో తన అత్త జి.పెంచలమ్మ గారి పెన్షన్ బెనిఫిట్స్ ని స్వాహా చేశారని మాలే శివ గారు చెప్పారు. రవి కుమార్ గారిపై వస్తున్న ఆరోపణల గురించి సమగ్రమైన విచారణ జరిపించమని ఉన్నతాధికారులు అధికారంగా పలు ధపాలుగా సంవత్సరాల తరబడి అధికారిక లేఖలు రాసినప్పటికి, స్పందించని కడప జిల్లా ట్రెజరీ శాఖ అధికారుల ఆగడం. రవి కుమార్ గారు ఉద్యోగంలో చేరినప్పటి నుండి మూడుసార్లు పదోన్నోతులు పొందినప్పటికి ఒక్కసారి కూడా ఈ జిల్లా నుండి ఒక జిల్లాకు నిబంధనల ప్రకారం ట్రాన్స్ఫర్ అవ్వకుండా అవినీతి సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారని ట్రెజరీ శాఖ ఉద్యోగులు చెప్తున్నారు. రవి కుమార్ గారు చేసిన అవినీతిని ప్రశ్నించినందుకు, విచారించి సమగ్రమైన నివేదిక ప్రభుత్వానికి సమర్పించబోతున్న తనపై అధికారి, అధికారి నాగరాజు గారిపై కార్యాలయంలో భౌతిక దాడి చేశారని, సదరు అధికారి లిఖిత పూర్వకంగా పోలీసులకు, జిల్లా అధికార యంత్రాంగానికి ఫిర్యాదు చేయడమే కాకుండా పత్రికా ముఖంగా ప్రకటించినప్పటికి జి. రవికుమార్ పై ఎలాంటి చర్యలు లేవని తెలిపారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ గారు, ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి అవినీతి సామ్రాజ్యానికి అధిపతిగా మారినటువంటి రవికుమార్ గారు చేస్తున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, ఆయన చేసిన ఆక్రమ ధనార్జనను రెవెన్యూ రికవరీ చేసి, చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు పెట్టి ఉన్నతి స్థాయి విచారణ జరిపించాలని జనసేన పార్టీ కడప నగర అధ్యక్షుడు శ్రీ మాలే శివ గారు విజ్ఞప్తి చేశారు.

## మానవత్వాన్ని చాటిన మాడుగుల జనసైనికులు



విశాఖపట్నం (జనస్వరం) : విధినిర్వహణలో ప్రమాదానికి గురై మంచానికి పరిమితం అయిన లైన్ మెన్ కు ఆర్థిక సహాయం అందించి జనసైనికులు మానవత్వం చాటుకున్నారు. మాడుగుల మండలం సత్యవరం గ్రామానికి చెందిన లైన్ మెన్ రమేశ్ ఇటీవల ప్రమాదానికి గురవడంవలనవెన్నెముకవిరగడంతోమంచానికే పరిమితం అయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న మాడుగుల నియోజకవర్గ జనసైనికులు రూ.21 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటుగా ఒక నెలకు సరిపడా వంట సరుకులు కూడా ఇవ్వడం జరిగింది. వారి కుటుంబానికి భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని మాడుగుల జనసేన కార్యకర్తలు భరోసా ఇచ్చారు. రమేశ్ విషయాన్ని జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. మాడుగుల నియోజకవర్గంలో జనసేన కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా మా వంతు సహాయం ఉంటుందని జనసేన నాయకులు భరోసా ఇచ్చారు.ఈ లాక్ డౌన్ సమయంలో కూడా మేమంతా కలసి కట్టుగా మా వంతు సహాయం చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ మరియు జె యస్ ఎం రాష్ట్ర పరిపాలన కార్యదర్శి బొయిదాపు కిరణ్, గుమ్మడి శ్రీరామ్, జీ.వి మూర్తి, రౌతు ప్రసాద్, రాము, శ్రీనాథ్, విజయ్, గట్టా రామారావు మరియు మాడుగుల జనసైకులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట ఆర్టీసీ డీపోలో కరోనా జాగ్రత్తలు పాటించాలని జనసైనికుల వినతి.



జగ్గయ్యపేట ( జనస్వరం ) : రాష్ట్ర ప్రభుత్వం సూచలను మేరకు రాష్ట్ర వ్యాప్తంగా, అదే విధంగా జగ్గయ్యపేట డిపో పరిధి కింద కొన్ని బస్సులని నియోజకవర్గ పరిధి కింద, విజయవాడ వైపు, విశాఖపట్నం వైపు, మరి కొన్ని పట్టణాలకు గాని ప్రజల సౌకర్యార్థం కోసం బస్సుల్ని నడపటం జరుగుతుంది అని, చాలా సంతోషం అని, ప్రస్తుతం విపరీతంగా పెరుగుతున్న కరోనా విషయాన కొన్ని జాగ్రత్తలు పాటించి బస్సుల్ని నడపవలసినదిగా కోరుచున్నాము అని నియోజకవర్గ నాయకులు ఈమని కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనసేన పార్టీ తరుపున స్థానిక డిపో మేనేజర్ గారికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది.

ఈ కార్యక్రమంలో కిషోర్ కుమార్ మాట్లాడుతూ దానికి సంబంధించి బస్సులకు శానిటైజేషన్ చేసే విషయంలో తగు చర్యలు పాటించమని, విజయవాడ నగరంలో ఈ కరోనా అనేది విపరీతంగా ఉన్న నేపథ్యంలో మరీ మన డిపో బస్సులు ద్వారా ప్రతిరోజూ ఎంతో కొంత మంది విజయవాడ వెళ్లి వస్తూ ఉంటారని, ఈ శానిటైజేషన్ చేయటం వలన కరోనా ని కొంత వరకైనా మనం కట్టడి చేయగలమని లేని యెడల తీవ్ర పరిణామాలు చోటు చేసుకుంటాయని ఆయన తెలిపారు. ప్రతి రోజు ప్రజల కోసం నడుపుతున్న బస్సులకు శానిటైజేషన్ తప్పనిసరిగా చేయవల్సినదిగా కోరుచున్నాము అని, ప్రయాణికులకు కూడా తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా వారికి అవగాహనా కలిపించాలని డ్రైవర్లని, కండెక్టర్లని కోరుచున్నాము. తక్షణమే తగు చర్యలు తీసుకుని ప్రజలని,ఉద్యోగుల్ని కూడా ఈ కరోనా బారిన నుండి కాపాడమని, అదే విధంగా రాష్ట్ర పరిధిలో ఉన్నటువంటి అన్ని డిపోలలో ప్రయాణికుల కోసం నడుపుతున్న బస్సులకు తక్షణమే తగు చర్యలు తీసుకోవాల్సినదిగా జనసేన పార్టీ తరుపున, పవన్ కళ్యాణ్ గారి తరుపున కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో త్రిశాంత్, తరుణ్, పాషా, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అసలు కాపు జాతికి మోసం ఎలా చేశారు? ఎవరు చేశారు? ~ శాంతి ప్రసాద్ సింగలూరి

న్యూస్ ( జనస్వరం) : చాలా మంది కాపు యువత అనాలోచిత ఆలోచన చేస్తున్నారని అది మంచిది కాదని జనసేన పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు శ్రీ శాంతి సింగలూరి గారు అభిప్రాయబడ్డారు. ఆయన తుని ఘటన ముందు తర్వాత అని విశ్లేషణ చేశారు.

**తుని ఘటన ముందు :**

శ్రీ చంద్రబాబు నాయుడు గారు గతంలో ఎన్నికల్లో గెలిచేందుకు చేసిన ప్రయత్నంలో భాగంగా పాదయాత్ర మొదలుపెట్టారు. ఆ పాదయాత్రలో ఎవరూ కూడా అడగకుండానే కాపులకు బీసీల రిజర్వేషన్ హోదా కల్పిస్తూ, ఇతర బీసీలకు అన్యాయం చేయకుండా ఇస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా కాపు యువత వారి భవిష్యత్తు కోసం, సంక్షేమం కోసం ప్రతి ఏటా రూ.1000 కోట్ల రూపాయల చొప్పున 5 సంవత్సరాలకు రూ.5000 వేల కోట్ల రూపాయల నిధులు ఇచ్చి కాపు జాతి అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో అపుడు చంద్రబాబు గెలవడానికి కూడా ఈ కాపు జాతి రిజర్వేషన్ కూడా ఒక అంశమే అని చెప్పారు శ్రీ శాంతి ప్రసాద్ గారు.

**తుని ఘటన తరువాత :**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి శ్రీ చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి పదవి చేపట్టి కొన్ని నెలలు గడిచినా కాపు కార్పొరేషన్ గానీ, బీసీ రిజర్వేషన్ గాని మాట ఎత్తకపోవడంతో ఒక పెద్దాయన దాని గురించి ప్రస్తావన తీసుకొచ్చి మరింత ఉధృతం అయ్యేలా చేశారు. ఈ విషయాన్ని అప్పటి మీడియా కూడా బాగా పాపులర్ చేసింది. ఆ పెద్దాయన సమక్షంలో తునిలో కాపు గర్జనకై ఒక బహిరంగ సభ జరిగింది. ఈ సభకు అప్పటి కాపు యువత హాజరు కాకపోతే మమ్మల్ని కాపుద్రోహులుగా చిత్రీకరిస్తారేమో అని అనుమానంతో అయిష్టంగా ఆ సభకు హాజరు అయ్యారు. ఈ సభను అప్పటి ప్రతిపక్ష పార్టీలోని నాయకుడు భూమన కరుణాకర్ రెడ్డి దీనికి సూత్రధారి అని ఆరోపణలు వచ్చినా వాటిని పట్టించుకొనే స్థితిలో కాపు ప్రజలు లేరు. ఆ తుని సభ మొదలైన కొన్ని నిమిషాల్లోనే పక్కనే ఉన్న తుని రైల్వే స్టేషన్ లో ఉన్న ఒక రైలు హఠాత్తుగా తగలబడడం జరిగింది. దీనికి కారణం ఎవరో ఇంతవరకూ నిర్ధారణ కాలేదు. అసలైన కారకులు ఎవరో ఆ దుర్గమ్మకే ఎరుక. చాలా మంది కాపు యువతపై అప్పటి ప్రభుత్వం కేసులు పెట్టి వేధించింది. ఈ పరిణామాల తర్వాత ప్రభుత్వం మంజునాథ కమీటీ ఏర్పాటు చేసింది. అలాగే కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం, మొదటి విడత నిధులు విడుదల చేయడం కూడా జరిగింది. ఆ తర్వాత జరిగిన కిర్లంపూడి సంఘటనలు కూడా గుర్తుండిపోయేవే.

మంజునాథ కమిటీ కాపుల కమిటీ అనగానే, పలు విమర్శలు బీసీ సంఘాలు తెలియజేసిన మీదట, దానిని బీసీ జనగణన అని చెప్పడం జరిగింది. చివరకు మంజునాథ కమీటీ సదరు రిపోర్ట్ ఇవ్వకుండానే, ఛైర్మన్ సంతకం లేకుండా కేవలం సభ్యుల సంతకాలు తీసుకొని, అప్పటి ప్రభుత్వం క్యాబినెట్లో చర్చించింది. ఆ చర్చించిన బిల్లును అసెంబ్లీలో తీర్మానం పెట్టి, ఆ బిల్లును ఆమోదం చేసి కేంద్ర ప్రభుత్వానికి సదరు తీర్మానం కాపీ అనగా బీసీ-ఎఫ్ పరిశీలించండి అని అప్పటి ప్రభుత్వం చేతులు దులుపుకొంది. దీనిని గమనించిన జనసేన నాయకులు కొందరు ఆ పెద్దాయనకు అది చట్టబద్ధంగా చెల్లదని వారించినా ఫలితం లేకుండా పోయింది. పైగా ఆ పెద్దాయన ప్రశ్నిస్తున్న జనసేన నాయకుల గొంతును నొక్కేయడం విశేషం. ఆ కమిటీకి ఛైర్మన్ సంతకం లేనిదే చట్టబద్దంగా చెల్లదని జనసేన లీగల్ సెల్ వారు బహిరంగంగా వారించినా ఎవరు పట్టించుకొన్న పాపానపోలేదు. అలా మొదటి సారి అప్పటి ప్రభుత్వం, ఆ పెద్దాయన కాపుజాతికి మోసం చేశారు.

కాలక్రమేణా కాపు కార్పొరేషన్ నిధులు సక్రమంగా విడుదల కాకపోవడం, విడుదల అయ్యే అరకొర నిధులు కూడా సరైన అర్హులకి అందకపోవడం, ఆ నిధుల చుట్టూ స్వార్థపరమైన నాయకులు వాలడం కాపు కార్పొరేషన్ మరింత క్షీణించసాగింది. అప్పటి ప్రభుత్వాలకు అనుగుణ జాడలోనే ఇప్పటి ప్రభుత్వం కూడా ఆ నిధుల చుట్టూ బెల్లం మీద ఈగల్లా చేరడం మరింత బాధాకరం.

ఎన్నికలు సమీపిస్తుండటంతో అప్పటి కేంద్ర ప్రభుత్వం వారు 10% ఉన్నత వర్గాలలో ఆర్థికంగా బలహీనత కలిగిన వారికి విద్యా, ఉపాధి దేశమంతటా EWS చట్టం కింద ఇవ్వటంతో, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మరో మోసానికి తెర లేపారు. కాపులకు 5%, కాపేతర అగ్ర కులాలకు 5% రిజర్వేషన్లు చొప్పున అసెంబ్లీలో తీర్మానం చేసి, ఆమోదింపచేసి మరలా కేంద్ర ప్రభుత్వం ఆమోదం కోసం పంపారు. వీటికి కూడా చట్టబద్ధత ఉండదని అందరికీ తెలుసు. నాటి జనసేన నాయకులు అప్పటి ప్రభుత్వాన్ని, ఆ పెద్దాయనను హెచ్చరించినా ఫలితం లేకుండా పోయింది. ఈ విధంగా మరోమారు కాపులకు మరోసారి మోసం చేశారు. ఈ పరిస్థితి వలన ఇపుడు కాపులకు బీసీ హోదా ఇవ్వాలా, లేక అగ్రవర్ణ స్థాయిలో నుంచి 5% రిజర్వేషన్లు ఇవ్వాలా అనే మీమాంస ఎదురయ్యి ఎటుకాకుండా కేంద్ర ప్రభుత్వం దగ్గర అలాగే మూలన పడి ఉన్నాయి.

అయితే ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రతి యేటా కాపు కార్పొరేషన్ కి రూ.2000 వేల కోట్ల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీ అమలు కాలేదని మన కళ్ల ముందు అర్థం అవుతోంది. ఇచ్చిన కాపు కార్పొరేషన్ నిధుల్లో కూడా రూ.500 కోట్లు ఇతర పథకానికి మళ్లింపు జరిగినా సొంత పార్టీ వారు కానీ, ప్రతిపక్ష పార్టీ కాపు ప్రజాప్రతినిధులు గాని నోరెత్తకపోవడం విశేషం. ఈ విషయమై జనసేన పార్టీ కాపు కార్పొరేషన్ మీద శ్వేత పత్రం విడుదల చేయమని బహిరంగంగా ప్రభుత్వాన్ని ఆదేశించినా ఎటువంటి ప్రయోజనం లేదు. అసలు కాపులకు కావాల్సింది హక్కుగా వచ్చే రాజ్యాధికారమా? లేకా బిచ్చంగా వచ్చే రిజర్వేషన్లా ? ఆలోచించాల్సింది కాపు జాతి వారే .

## జనసేన ప్రెస్ నోట్స్

### కరోనా కట్టడిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరిగ్గా పని చేయడం లేదు

» వైద్య సిబ్బంది రక్షణలో ఉదాసీనత
» ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వలేదు
» ఆ పథకంలో కేంద్ర ప్రభుత్వం రూ.9 వేల కోట్లు అందించింది
» ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన
» జనసేన, బిజెపి నిర్ణయం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కరోనా వ్యాప్తి ఆందోళన కలిగిస్తోందని జనసేన, బిజెపి పార్టీ కీలక నేతల సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కరోనా శాంపిల్స్ ఎక్కువగా సేకరిస్తున్నప్పటికి కరోనా తీవ్రతను అదుపు చేయడం లేదని సమావేశంలో పాల్గొన్న బిజెపి జాతీయ కార్యదర్శి శ్రీ వి. సతీష్ ఆందోళన చేశారు.వైద్యులయొక్కపరిరక్షణకుసరిగ్గాఏర్పాట్లు చేయడం లేదని స్పష్టంగా అర్థం అవుతోందని ఇరుపార్టీల నాయకులు అభిప్రాయబడ్డారు. కరోనా నివారణలో ఎక్కడ లోతుపాట్లు ఉన్నా కూడా ప్రజల పక్షాన నిలబడి ఉభయపక్షాలు పోరాటం చేయాలని నిర్ణయించుకొన్నాయి. ఈ విపత్కర సమయంలో దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదిగారు ప్రకటించిన ఆత్మ నిర్భర భారత్ ఆంధ్రప్రదేశ్ లో ఏవిధంగా జరుగుతుందో క్షుణ్ణంగా పరిశీలించి మళ్ళీ మీడియా సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇప్పటికే ఆత్మనిర్భర భారత్ కు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలను పంచామని తెలియజేశారు. గరీబ్ కళ్యాణ్ యోజన, సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు అమలు చేస్తున్న పథకాలపై సమీక్ష నిర్వహించాలని ఇరు పార్టీలు నిర్ణయించుకొన్నాయి. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా నిర్మించిన ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకూ లబ్ధిదారులకు అందించలేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం రూ.9 వేల కోట్లను అందించిందని గుర్తు చేసుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తుల అమ్మకం, ప్రభుత్వ భూములు, గుంటూరు మార్కెట్ అమ్మకం, విద్యుత్ బిల్లుల విషయంలో ఇరు పార్టీలు పోరాడి సాధించిన విజయాలను గుర్తుచేసుకున్నారు. అలాగే ఈ లాక్ డౌన్ సమయంలో పేదలకు అందించిన నిత్యావసర సరుకులు అందించడంలో సంతృప్తి చెందినట్లు ఇరు పార్టీ నాయకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఏవైనా సమస్యలు ఉంటే ఇలాగే కలసి పోరాడాలని నిర్ణయించుకున్నాయి. ఈ సమావేశంలో జనసేన పార్టీ నుంచి శ్రీ పవన్ కళ్యాణ్ గారు, శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, బిజెపి పార్టీ నుంచి శ్రీ సతీష్ గారు, శ్రీ సునిల్ దియోదర్ గారు, శ్రీ జీవియల్ నరసింహా రావు, శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు, శ్రీమతి పురందేశ్వరి గారు, శ్రీ సోము వీర్రాజు గారు, శ్రీ మధుకర్ గారు, ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### విజయనగరంలో బిజెపి ~ జనసేన అభ్యర్థిపై హత్యాయత్నం దారుణం

జనస్వరం న్యూస్ : ఈ కరోనా విపత్కర సమయంలో తన డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను తన వంతు సామాజిక బాధ్యతగా చేయిస్తున్న విజయనగరానికి చెందిన బిజెపి నాయకుడు శ్రీ కాళ్ల నారాయణ రావు పై అధికార పక్షం గూండాలు దాడి చేయడం దారుణం. శ్రీ నారాయణ రావు గారు విజయనగరం కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన ~ బిజెపీ అభ్యర్థిగా ఎన్నికల్లో ఉన్నారు. తన డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య పనులు సరిగ్గా లేవని, తానే పూనుకొని చేయిస్తుంటే వాలంటీర్ల ద్వారా వైసీపీ నాయకులు అడ్డుకున్నారని తెలిసింది. తానే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పని చేయిస్తామని సంబధిత అధికారులకు తెలియజేసి పని చేయిస్తుంటే వైసీపీ గూండాలు అడ్డుకోవడం కాకుండా భౌతికంగా దాడి చేశారని, అలాగే తన ఇంటి సభ్యులా మీద కూడా దాడికి పాల్పడ్డారని తెలుస్తోంది. ఈ ఘటనపై వెంటనే తక్షణమే రాష్ట్ర డీజీపీ సమగ్ర విచారణ చేపట్టాలని, జిల్లా ఎస్పీ గారు రంగంలోకి దిగి హత్యాయత్నానికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే అధికార పక్ష గూండాల దాడులపై రాష్ట్ర హోంశాఖ మంత్రి, జిల్లా మంత్రి సమాధానం ఇవ్వాలని జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు కోరారు. విజయనగరం జిల్లాలోనే ఉన్నా పెదపెంకి గ్రామాన్ని చూస్తే తెలుస్తుంది పారిశుద్ధ్య పనులను విస్మరిస్తే పరిస్థితులు ఎంత భయంకరంగా ఉంటాయో. ఆ గ్రామంలో బోధకాలతో బాధపడుతున్నవారు అనేకమంది ఉన్నారని, మీరు ఎలాగూ చేయడం లేదని స్వచ్ఛందంగా వచ్చి చేసేవారిని అడ్డుకొని కత్తులతో దాడి చేయడం దారుణమని శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు.

### గల్ఫ్ జనసైనికుల సేవలకు నా అభినందనలు.

న్యూస్ (జనస్వరం) : గల్ఫ్ దేశాలలో ఉద్యోగాలు చేసుకుంటూ మీరు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తున్నాయని జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు సంతృప్తికర వ్యక్తం చేశారు. మీరు చేస్తున్న ప్రతి కార్యక్రమం మీడియా, మన పార్టీ నాయకుల ద్వారా నా వరకూ చేరుతూనే ఉన్నాయి. ముఖ్యంగా కోవిడ్ -19 కారణంగా అటు ఉపాధి లేక, ఇటు స్వదేశానికి రాలేక చిక్కుకపోయిన తెలుగువారికి మీరు అందించిన చేయూత నా మనసును హత్తుకుంది. ఏకంగా ఒక విమానాన్ని బుక్ చేసి, సుమారు 175 మంది గల్ఫ్ దేశాల నుండి తెలుగువారిని తెలుగు రాష్ట్రాలకు తీసుకు రావడం గొప్ప విషయం. “ ప్రజాసేవే జనసేన పరమార్థం ” అన్న జనసేన సిద్ధాంతాన్ని మీరు నిస్వార్థంగా ఆచరించి చూపుతున్నందుకు నా హృదయపూర్వక ధన్యవాదములు. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క జనసైనికున్ని మనసారా అభినందిస్తున్నాని జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ప్రశంసించారు. గల్ఫ్ దేశాల నుండి స్వదేశానికి రావడానికి టికెట్ కూడా కొనుక్కోలేని స్థోమత లేని వాళ్ళకు జనసైనికులే టికెట్ కొనించడం హర్షించదగ్గ విషయం.

### పోలీస్ అధికారులు, వైద్యుల మృతి బాధాకరం

జనస్వరం న్యూస్ : కరోనా మహమ్మారి కట్టడి పోరులో భాగంగా క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న వారు ఆ కరోనా మహమ్మారికే బలవ్వడం బాధాకరం. పోలీసు, పారిశుద్ధ్య, వైద్య రంగాలకు చెందిన వారు ఈ కరోనా మహమ్మారికి బలవ్వడం మనసును కలచివేస్తుంది. తిరుపతి, అనంతపురం నగరాలలో సర్కిల్ ఇన్స్పెక్టర్లుగా పని చేస్తున్న ఇద్దరు అధికారులు కరోనాతో మరణించడం బాధాకరం. అలాగే గుంటూరు జిల్లాలో సీనియర్ వైద్యాధికారితో పాటుగా రాష్ట్రంలో మరో ముగ్గురు యువ వైద్య విద్యార్థులు మరణించడం దిగ్భ్రాంతికరం. కోవిడ్ నిబంధనల కారణంగా మృతి చెందిన వారి పేర్లతో నివాళులు అర్పించలేని నిస్సహాయ స్థితి మనది. డిపార్ట్మెంట్ లో మంచి పేరు ఉండి, ఎంతో మంచి భవిష్యత్తు ఉన్న ఇద్దరు పోలీసు అధికారులు మరణించడం మాటకు అందని విషాదం. చిన్న పాటి అజాగ్రత్త వహించినా మన ప్రాణానికే ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. ప్రభుత్వం కూడా ప్రభుత్వోద్యుగులకు అవసరమైన మేరకు రక్షణ ఏర్పాటుగా పీపీఈ కిట్లు, శానిటైజర్స్, మాస్కులు, అందుబాటులో ఉంచాలని జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రభుత్వాన్ని కోరారు. మృతి చెందిన కుటుంబాలకు ఉదారంగా నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పోయిన మనిషిని ఎలాగూ తెచ్చివ్వలేము, కనీసం వారి కుటుంబాలకు వారు లేని లోటు తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని శ్రీ పవన్ కళ్యాణ్ గారు కోరారు.

### కోవిడ్ విధుల్లో నిమగ్నమై చనిపోతున్న వారి కుటుంబాలను ఆదుకోవాలి

» ఫ్రంట్ లైన్ వారియర్స్ త్యాగాలను విస్మరించవద్దు
» ఒక్కో కుటుంబానికి రూ.కోటి రూపాయల పరిహారం... ఉద్యోగం ఇవ్వాలి.
» కరోనా బారిన పడిన ప్రతి ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగికి వేతనంతో కూడిన ప్రత్యేక ఎలవు మంజూరు చేయాలి.

జనస్వరం న్యూస్ : ప్రస్తుతం కరోనా మహమ్మారి మానవ జాతిని భయపెడుతున్న విషయం తెలిసిందే. ఈ క్లిష్ట తరుణంలో ముందుండి ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తున్న వైద్యులు, నర్సింగ్ స్టాఫ్, ల్యాబ్ ఉద్యోగులు, ఆసుపత్రి సిబ్బంది, పోలీసులు, పారిశుద్ధ్య కార్మికులు... ఇలా ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ఉన్న ప్రతి ఒక్కరి సేవలు విస్మరించలేనివి. కరోనా పోరులో ఆ వైరస్ కు బలి అయిన ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యతను విస్మరించకూడదు. వారికి పరిహారంగా రూ. కోటి రూపాయలు ఇవ్వాలి. ఆ కుటుంబంలో తక్షణమే ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు పలువురు విధులకు హాజరు అవుతున్నారు. ఆ సమయంలో వారు కరోనా బారిన పడుతున్నారు. వైద్యానికి, తదనంతరం తీసుకోవాల్సిన విశ్రాంతికి నాలుగు వారాల సమయం అవసరం అవుతుందని వైద్య నిపుణులుచెబుతున్నారు.కావునవారికివేతనంతో కూడిన ప్రత్యేక సెలవులు ఇవ్వాలని కోరారు.

### జనసైనిక్ పంచ్

డా. సందీప్ పంచకర్ల

» ఎన్నికల ముందు పార్టీ మ్యానిఫెస్టో రాసుకున్నట్లు, రాజ్యాంగాన్ని నచ్చినట్లు రాసుకుంటాం అంటే కుదరదు.

» 70 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో నెహ్రూ కాలం నుంచి పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు ఇస్తున్నారు. ఇప్పటికీ ఇస్తూనే ఉన్నారంటే మీరు ఇస్తున్నది పేదలకు కాదు మీ అనుచర వర్గానికి ఇస్తున్నారనడంలో ఏమాత్రం సందేహం లేదు .

### ఆస్ట్రేలియాలో తెలుగు బాషకు అరుదైన గౌరవం




న్యూస్ జనస్వరం : విభిన్న సంస్కృతులకు, సాంప్రదాయాలకు నిలయమైన ఆస్ట్రేలియాలో మన తెలుగు భాషకు అరుదైన గౌరవం లభించింది. ఒకటో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో చదువుకొనే విద్యార్థులు తెలుగు భాషను ఐచ్ఛిక అంశంగా ఎంపిక చేసుకొనే అవకాశాన్ని కల్పిస్తూ ఆస్ట్రేలియా ప్రభుత్వం తెలుగు భాషకు పట్టం కట్టింది. అంతేకాకుండా తెలుగు భాషను ఆప్షనల్గా ఎంపిక చేసుకొన్న వారికి ఉత్తీర్ణతలో 5 పాయింట్లు అదనంగా వస్తాయి. చదువులోనే కాకుండా అక్కడ ఉద్యోగాలు చేసేవాళ్లు శాశ్వత నివాసం కోసం కూడా తెలుగు భాష ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆస్ట్రేలియాలో ఇప్పటి వరకు హిందీ, పంజాబీ, తమిళ భాషలకు అక్కడి ప్రభుత్వం నుంచి గుర్తింపు లభించగా, 4వ భాషగా తెలుగు ఆ గౌరవాన్ని దక్కించుకోవడం విశేషం. దీంతో మెల్బోర్న్, సిడ్నీ, విక్టోరియా, న్యూసౌత్‌వేల్స్, క్వీన్స్‌లాండ్,సౌత ఆస్ట్రేలియా లో ఉన్న తెలుగువారికి ప్రయోజనం లభించనుంది.

### ట్విట్టర్ లో పవన్ కళ్యాణ్ పేరిట ఫ్యాన్స్

న్యూస్ జనస్వరం : ట్విట్టర్ లో పవన్ కళ్యాణ్ పేరిట తన ఫ్యాన్స్ అరుదైన రికార్డ్ సొంతం చేసుకున్నారు. జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి పుట్టిన రోజుకు 50 రోజుల ముందుగా అడ్వాన్స్ హ్యాపీ బర్త్ డే అని #AdvanceHBD-Pawankalyan అని ట్యాగ్ వేసి 27.3 మిలియన్ల ట్వీట్లు వేసి ఇండియన్ రికార్డ్ సృష్టించారు.



## సరికొత్త ప్రయోగం " జనసేన ఇంటి పంట "

జగ్గం పేట ( జనస్వరం ) : ఈ కరోనా విపత్కర సమయంలో చాలా మంది ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. కొందరి కుటుంబాలు తమ కుటుంబాన్ని కూడా పోషించుకోలేని స్థితిలో ఉండడం కూడా మనం చూస్తున్నాం. లాక్ డౌన్ ప్రారంభించిన కొత్తలో చాలా వరకు దాతలు ముందుకు వచ్చి తగినంత ఆర్థిక సహాయం, కాయగూరలు అందజేశారు. నెల నెల అలా సాయం చేయాలంటే కుదరదు. అందుకే జగ్గంపేట జనసేన ఇంచార్జ్ మరియు ఆ నియోజకవర్గ జనసైనికులు వినూత్న ప్రయత్నం చేస్తున్నారు. ఈ కరోనా కాలంలో ఉపాధి కోల్పోయిన బాధితులకు, పేద కుటుంబాలకు కాయగూరలు మరియు ఆకుకూరల విత్తనాల ప్యాకెట్స్ పంచి పెడుతున్నారు. ఆ విత్తనాలను పంచిపెడుతూ ఎరువుల సాయంతో ఎలా పండించాలో వివరిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ జనసేన సిద్ధాంతాలను ప్రచారం చేయడమే కాకుండా, పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలి అని ప్రచారం చేయడం విశేషం.



ఇప్పటి వరకూ నియోజకవర్గం మెత్తం మీద 30 వేల విత్తన పాకెట్లను పంచారు. ఈ కరోనా కష్ట కాలంలో ప్రజలకు ఆకుకూరలు, కాయగూరలు వాళ్ళ కళ్ళముందే సేంద్రీయ ఎరువులతో పండడం వల్ల మార్కెట్ లోకి వెళ్లకుండా ఉంటుందని ఈ కష్ట కాలంలో జనసేన సహకారం మరువలేమని నియోజక ప్రజలు అభినందిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని జనసేన లక్ష్యమని, ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఈ కార్యాక్రమాన్ని చేపట్టాలని జగ్గంపేట జనసేన ఇంచార్జ్ శ్రీ సూర్య చంద్ర తెలియయజేశారు.


# కరోనాపై పోరుకు
## రోగ నిరోధక శక్తి పెంచే చిట్కాలు పాటిద్దాం.
## కరోనాకు దూరంగా ఉందాం.

న్యూస్ ( జనస్వరం ) : మన దేశంలో రోజురోజుకి కరోనా వైరస్ విపరీతంగా వ్యాపిస్తోంది. మనం కరోనా వైరస్ తో పోరాడాలి అంటే, ముందుగా మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుకోవాలి. మరి రోగ నిరోధక శక్తిని ఎలా పెంచుకోవాలో మనకు ఆయుష్ మంత్రిత్వ శాఖ వారు కొన్ని మార్గదర్శకాలను విడుదల చేశారు అవేంటో చూద్దాం రండి.

**సాధారణ నియమాలు :**

1.రోజంతా గోరు వెచ్చని నీరు తాగాలి.

2.ప్రతి రోజు యోగాసనాలు చేయండి మరియు ప్రాణాయామం చేయండి. కనీసం అరగంట పాటు ధ్యానం చేయండి.



3.పసుపు, జీలకర్ర కొత్తిమీరను రోజూ వంటల్లో ఉపయోగించండి.

**సాధారణ ఆయుర్వేద విధానాలు :**

1. నాసల్ అప్లికేషన్ నువ్వుల నూనె లేదా కొబ్బరి నూనె లేదా నెయ్యి. వీటిలో ఏదో ఒకదాన్ని ఎంచుకొని ఉదయం, సాయంత్రం రెండు ముక్కు రంధ్రాల్లో రెండు, మూడు చుక్కలు చొప్పున వేసుకోవాలి.

2. ఆయిల్ పుల్లింగ్ థెరపీ - ఒక టేబుల్ స్పూన్ నువ్వుల నూనె లేదా కొబ్బరి నూనెను నోట్లో వేసుకొని రెండు మూడు నిమిషాల పాటు పుక్కలించాలి. ఆపై గోరు వెచ్చటి నీటితో మరొకసారి పుక్కలించాలి. ఇలా రోజుకు ఒకసారి లేదా రెండు సార్లు చేయడం మంచిది.

3. నిమ్మరసం నీరులోకి కాస్తా ఉప్పు లేదా చక్కెర వేసుకొని తాగడం మంచిది. ఆ నీరు కూడా గోరు వెచ్చని నీరు అయితే ఇంకా మంచిది. ఇలా రోజుకు రెండు సార్లు తాగండి.

**ఆయుర్వేద రోగ నిరోధక శక్తి పెరగడం కోసం :**

1. ప్రతిరోజూ ఉదయం 10 గ్రాముల చ్యవన్ ప్రాస్ తీసుకోవడం మంచిది. షుగర్ పేషంట్స్ షుగర్ ఫ్రీ చ్యవన్ ప్రాస్ తీసుకోవడం మంచిది.

2. హెర్బల్ టీ తాగండి. తులసి, దాల్చిన చెక్క, నల్ల మిరియాలు, శొంఠి వేసుకొని తయారు చేసిన హెర్బల్ టీ, మరింత ఉపయుక్తం. రుచిని కోరుకునే వారు బెల్లం, నిమ్మరసం జత చేసుకోవచ్చు. రెండు సార్లు తీసుకోవాలి రోజుకి.

3. గోల్డెన్ మిల్క్ - 150 ఎం ఎల్ వేడి పాలలో అర టీ స్పూన్ పసుపు వేసుకొని రోజులో రెండు సారు తాగితే ఆరోగ్యానికి మంచిది.

**పొడి దగ్గు / గొంతు నొప్పి సమయంలో :**

1.తాజా పుదీనా ఆకులు లేదా అజ్వైన్ ( కారవే విత్తనాలు ) తో ఆవిరి పీల్చడం రోజుకు ఒకసారి సాధన చేయవచ్చు.

2.దగ్గులేదా గొంతులోచికాకువచ్చినపుడు సహజ చక్కెర / తేనెతో కలిపిన లవంగం పొడిని రోజుకి 2 - 3 సార్లు తీసుకోవచ్చు.

3.ఈ చర్యలు సాధారణ పొడి దగ్గు, గొంతు నొప్పికి చికిత్స చేస్తాయి. అయితే ఈ లక్షణాలు కొనసాగితే వైద్యులను సంప్రదించడం మంచిది.

పైన పేర్కొన్న చర్యలను ఒక వ్యక్తి సౌలభ్యం ప్రకారం సాధ్యమైనంతవరకూ అనుసరించవచ్చు. ఈ చర్యలు దేశ వ్యాప్తంగా అన్నీ ప్రముఖ వైద్యాలను అనుసరించడం ద్వారా సిఫారసు చేయడం జరిగింది.

## సింహాచలం గోశాల నుంచి గోపాలకుల తొలగింపు, జనసేన పోరాటం, తిరిగి విధుల్లోకి గోపాలకులు

అడివివరం ( జనస్వరం ) : సింహాచలం దేవస్థానంలోని గోశాలలో సుమారుగా 270 గోవులు ఉన్నాయి. వాటిని సంరక్షిస్తున్న 31 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను విధుల్లోనుంచి ఉన్నట్టుండి తొలగించడం పెద్ద దుమారమే రేగింది. ఉద్యోగులను తొలగించడంతో గోవుల సంరక్షణ కరువై మూడు పశువులు మృత్యువాత చెందాయి. ఒక దూడకు జన్మనిచ్చి పశువు సంరక్షణ కరువైప్రాణాలతోకొట్టుమిట్టాడుతోంది. సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి డి. భ్రమరాంబ గారు తెలియజేస్తూ గోశాలకు సిబ్బందిని పంపిస్తున్న గుత్తేదారు టెండర్ ను దేవస్థానం చైర్ పర్సన్, దేవాదాయశాఖ కమీషనర్ అనుమతి పొందలేదని , అందుకే సిబ్బందిని విధుల్లోనుంచి తొలగించాల్సి వచ్చిందని సంజాయిషి ఇచ్చారు. అప్పన్న గోశాల ఆధారంగా అనేక సంవత్సరాలుగా చేస్తున్న మమ్మల్ని ఉన్నట్టుండి ఇలా తొలగించడం, మేము రోడ్డున పడ్డామని ఉద్యోగులు వాపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న జనసేన నాయకులు డా.సందీప్ పంచకర్ల, సుందరపు విజయ్ కుమార్ గారు, ఇతరులు గోశాలను సందర్శించి పశువుల సంరక్షణకోసంవెంటనేతొలగించినఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని ఆ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవడం జనసేన పోరాటమే అని ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఈ కరోనా సమయంలో భవన నిర్మాణ కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలి.

కడప ( జనస్వరం) : రాష్ట్రం మొత్తం కరోనా బారిన పడి పేద మరియు ఉపాధి పనుల మీద ఆధారపడిన కుటుంబాల పరిస్థితి చాలా దుర్భరంగా ఉందని జనసేన పార్టీ నగర అధ్యక్షులు మాలే శివ, జిల్లా లీగల్ సెల్ నాయకులు తోట బాలసుబ్రమణ్యం గారు భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కరోనా మహమ్మారి నేపథ్యంలో బడా బాబులకు తాయిలాలు ప్రకటించారని బడుగు బలహీన వర్గాలకు సహాయం చేయడం లేదని, ఇకనైనా వారిని ఆదుకోవాలని కోరారు.

## మన ఊరు - మన బాధ్యత

రైల్వే కోడూరు ( జనస్వరం ) : రైల్వే కోడూరు లోని బైపాస్ రోడ్ లో ఉన్నటువంటి కొత్త బస్టాండ్ దగ్గర వర్షపు నీరు ఆగిపోయి జనాలు ఇబ్బంది పడుతున్నటువంటి ఈ సమస్యని గత వారం ముందు జనసేన పార్టీ నాయకులు ఆ సమస్య మీద స్పందిస్తూ అంకిపల్లి అఖిల్ కళ్యాణ్, మరిరెడ్డి ప్రసాద్, బుల్లి వెంకట సాయి స్థానిక పంచాయతీ ఆఫీస్ లో పంచాయతీ సెక్రెటరీ శివ శంకర్ రాజు గారికి వినతిపత్రం ఇచ్చి ఆ సమస్యను వారం లోపు ఆ సమస్యను పూర్తిచేయాలని చేయకపోతే ఆ మురికి గుంటలో నే ధర్నా కూర్చుంటామని తెలియజేయడం జరిగింది. దానికి పంచాయతీ సెక్రెటరీ గారు సానుకూలంగా స్పందించి అక్కడున్న సమస్యను, జేసిబి మిషన్ పెట్టి పూర్తిగా క్లీన్ చేయించడం జరిగింది. ఇదే దారిలో అధికార పార్టీ నాయకులు నిరంతరం తిరుగుతూ ఉన్నా కూడా ఎవరూ సమస్యని పట్టించుకోలేదు. కానీ జనసేన పార్టీ ఎప్పుడు జనంలో జనం పడుతున్న సమస్యల పైన పోరాటం చేస్తూ ఉంటుంది అని స్థానిక జనసేన నాయకులు అంకి పల్లి అఖిల్ కళ్యాణ్, మరి రెడ్డి ప్రసాద్, ఉల్లి వెంకట సాయి లు తెలిపారు


జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

9642067900

janaswaramnews@gmail.com